**S. దానియేల్ సంపత్ కుమార్**
**డోర్ నెం: 147, తిరునిలై కాలని,**
**విచూర్ పోస్ట్, చెన్నై-600103**




*for books contact :*

**S.DANIEL SAMPATH KUMAR**
*No. 147, Thirunilai colony ,*
*vichoor post , chennai - 600 103*
*E-Mail : sdanielsampathkumar@gmail.com*
*Website : danielendtimebooksministry.org*
*Phone No :* 99419 74213 , 96001 71260

**Telugu**

# *The Spoken Word*

*by*

*WILLIAM MARRION BRANHAM*

# ప్రభువైన యేసు క్రీస్తుయొక్క నామమున బాప్తిస్మము ఇచ్చుట సరైనదా లేక తప్పైనదా?

**(COD Vol 1: ప్రశ్నలు 36 & 37)**

**IS IT RIGHT OR WRONG TO GIVE BAPTISM IN THE NAME OF THE LORD JESUS CHRIST?**

**(COD Vol 1: Q & A: 36 & 37 )**

పలుకబడిన మాటయే మూలవిత్తనం

# ప్రభువైన యేసు క్రీస్తుయొక్క నామమున బాప్తిస్మము ఇచ్చుట సరైనదా లేక తప్పైనదా?

**(COD Vol 1: ప్రశ్నలు 36 & 37)**

## IS IT RIGHT OR WRONG TO GIVE BAPTISM IN THE NAME OF THE LORD JESUS CHRIST?

**(COD Vol 1: Q & A: 36 & 37 )**

**36. ఎందుకని ఒక వ్యక్తి ''తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ''కు బదులుగా యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందవలయును?**

నాయొద్ద రెండు లేక మూడు యున్నవి. ఇచ్చట ఒకటి యున్నది.

**37. సహోదరుడు బిల్, గతరాత్రి మీరు మాటలాడుచున్న తప్పుడు బాప్తిస్మము గురించిన అంశము ఏమిటి, అది నీటివలననా లేక ఆత్మ వలననా? అది నీటివలనదైనయెడల మరి మీరు యేసు క్రీస్తు నామమని చెప్పిరి, ఎందుకని మత్తయి 28:19లో ఈ విధముగా చెప్పుచున్నది, ''తండ్రి యొక్కయు, కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు''? దయచేసి వివరించుము.**

ఇప్పుడు ఇవన్నియును కుట్టెడు వాడిగా నుండులాగున నుండును, అయితే ఈ విషయమును గురించి ఇంకొక చోట ఎచ్చటో ఇది కలదని నేను నమ్ముచున్నాను. ఓ, అది మూడు చోట్ల కలదు. దానిని నేను తీయుటకు ప్రయత్నించెదను. మనము చూచెదము. మీరు నాతో కొద్ది నిమిషములు సహకరించి యుండగలరా? అది మంచిది. ఈ ప్రశ్నలకు జవాబులిచ్చుటకై మనము ఇప్పుడు దీనిని ప్రారంభించెదము. బహుశా, వాటిలో కొన్నిటిని మనము తీసివేసి, (తక్కిన వాటిని) రేపటి దినమున వాటిని చూచెదము. లేనియెడల ఆదివారపు పాఠశాలలో లేక వేరెప్పుడైనను. అయితే ఈ జనులు ఒకవేళ ... దీనిని అడుగుచున్నారు మరి రేపు బాప్తిస్మము కలదు. మీరు

ఎటువంటి బాప్తిస్మమును పొందినను అది నాకనవసరము. కాని పరిశుద్ధ గ్రంథములో అపోస్తులులు బోధించిన చెప్పిన ప్రకారముగానే నేను కూడా చెప్పబోవుచున్నాను. చూశారా?

ఇప్పుడు, గతరాత్రి మనము కనుగొనియున్నాము, కాతొలిక్కు సంఘము స్థాపింపబడినపుడు, అది ఒక తప్పుడు ప్రభు రాత్రి భోజనమును ప్రవేశపెట్టినది. ''మీరు పరిశుద్ధ మహాప్రసాదము (రొట్టె)ను గైకొనునపుడు, అనగా అక్కడ పరిశుద్ధ రాత్రి భోజనమును తీసికొనినపుడు మీరు పరిశుద్ధాత్మను పొందుచున్నారని,'' దాని అర్ధముగా చెప్పుచున్నది. అది పరిశుద్ధాత్మ కాదు; అది ఒక పలుచని రొట్టె.

ప్రొటెస్టెంట్ సంఘము చేతులతో కరచాలనము చేసి, పుస్తకములో వారి పేరును నమోదు చేసినదానినే వారు ''దానిని పొందియున్నాము,''యని చెప్పెదరు.

అయితే దానిని పొందుటకు నిజమైన మార్గమేదనగా, అది పరిశుద్ధాత్మయొక్క బాప్తిస్మము.

మరిప్పుడు, కాతొలిక్కు సంఘము వారి కాతొలిక్కు మత సంబంధమైన పాఠ్యక్రమమును (కాతిసిజమ్) తీసికొని వచ్చినది. లూథరు దానిని కలిగియుండెను, మెతడిస్టు సంఘము దానిని కలిగియుండెను, ఎపిస్కోలినులు దానిని కలిగియున్నారు, మరియు అనేక ఇతరులు కూడా దానిని కలిగియున్నారు, కాతసిజమ్. కాతొలిక్కు చర్చియొక్క అనేక పారంపర్యాచారములను ఇంకా కూడా ప్రొటెస్టెంట్ సంఘములు పట్టుకొని వాటిని ఆచరించు చున్నవి; పరిశుద్ధ బైబిలు ప్రకారము ఇవి ఆమెను వాటితో ఏకముగా ఐక్యపరచు చున్నవి.

అయితే బైబిలులో ఏ పేజిలలోనైనా గాని ''తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ,'' నామమున బాప్తిస్మము పొందిన ఏ ఒక్క వ్యక్తికూడా లేడు. ఆది కాతొలిక్కు సంఘము స్థాపించబడు వరకు ''తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ యొక్క నామమున బాప్తిస్మము పొందిన వ్యక్తి ఒక్కడును లేడు.'' అది బైబిలులో ఎచ్చటను లేదు! మరియు ఒకవేళ మీలో ఎవరైనా గాని ఒక్క చోట దానిని చూపించిన యెడల ''తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ,''యను నామమును ఉపయోగించి ఏ ఒక్క వ్యక్తియైనను బాప్తిస్మము నొందినయెడల నాకు దానిని చూపి మరి నాకు చెప్పుడి, ఏలయనగా నేను ఇరువది సంవత్సరములకు పైగా నేను ఆ విషయములను

కాకుండా మీ సంఘము చెప్పిన విధముగానో లేదో ఏదో మూర్ఖత్వముతోనో లేక స్వల్పముగా ఎరిగి, ఎరుగుదుననే గర్వమును గలిగిన వారేదో చెప్పినదానిని మీ మనస్సులో ఉంచుకొని దీనిని చూడకండి, కాని దేవుని వాక్యము ద్వారానే దీనిని మీరు చూడవలెను. నిశ్చయముగా!

సర్వశక్తిమంతుడైన దేవుడు, ఈ విధముగా సహజాతీతమైన సూచనలతో, నూతన నిబంధనకు పిదప ఎన్నడూ చూచి ఎరుగని సంభవములతో ఆయన నాకు అనుగ్రహించిన ఈ పరిచర్యను, మరియు అటువంటి అసత్య ప్రత్యక్షతతో ఆయన నన్ను నడిపించునా? నిశ్చయముగా కాదు! మరియు సహోదరుడా, నేను విదేశ పర్యటన నుండి మరల వచ్చిన పిదప, నేను నాయొక్క సమయములో ఎక్కువ భాగమును దేవునియొక్క వాక్యమును ప్రసంగించుటకు మాత్రమే నేను వినియోగించెదను తప్పనిచ్చి, దైవిక స్వస్థత కొరకు మరియు అద్భుతములకొరకు వినియోగించను. అది ఖచ్చితముగా సరియే. నిజముగా. ఇప్పుడు మనము చూచెదము.



గురించి తరచి తరచి పరిశోధించి, పరిశోధించి మరియు దాని లోపలంతా పరిశీలించి చూచాను, కావున ఆ విధముగా ఏమైనయున్న యెడల దయచేసి నాకు చూపించుడి. మరియు అది ఒక పొరపాటు! అది ఒక కాథొలిక్కు ఉపదేశము అంతే కాని బైబిలు యొక్క ఆజ్ఞ కాదు.

ఇప్పుడు ప్రియమైన సహోదరుడా, అది ఎందుచేత అని పరిశీలించి చూచి అటు తర్వాత, మీ ప్రశ్న యొద్దకు వెళ్ళెదము. పరిశుద్ధ యోహాను ... నేను మత్తయి 28:19ని చెప్పుచున్నాను. మనము మరల వెనుకకు వెళ్ళి చూద్దాము అది మంచిది. మీయొక్క పరిశుద్ధ గ్రంథమును నాతో త్రిప్పండి, ఎందుకనగా నాతో కలిసి మీరు కూడా ధ్యానించవచ్చు. దానిని గురించి చెప్పిన స్థలము అచ్చటే యున్నది. పరిశుద్ధ గ్రంథములో ఒక స్థలమందు ...

''ఇద్దరు ముగ్గురు సాక్షుల నోట ప్రతి మాట స్థిరపరచబడునని,'' యేసు చెప్పియుండ లేదా?

నేను మిమ్ములను బైబిలులోనికి తీసికొని వెళ్ళగలను అక్కడ ఇట్లు చెప్పబడి యున్నది, ''యూదా ఇస్కరియోతు పోయి ఉరివెట్టుకొనెను,'' నీవు పోయి ఆ విధముగా చేయుము.

''మనుష్య కుమారుడు,'' అది ఆయనే, ''ఇప్పుడు పరలోకములోనున్న వాడు, మరల తిరిగి వచ్చును,'' మరియు ఇచ్చట భూమి మీద ఇప్పుడు నిలుచుకొని యున్నాడు,'' అని పరిశుద్ధ గ్రంథమందు యేసు పలికిన మాటలయొద్దకు మిమ్ములను తీసికొని వెళ్ళగలను. మరియు చెప్పెను, ''ఇప్పుడు పరలోకములోనుండు మనుష్య కుమారుడు,'' మరి ఇచ్చట ఇప్పుడు భూమి మీద నిలుచుకొని యున్నాడు.

ఆయనయొక్క వాక్యమును గురించి మీరెరుగవలెనని ఆశించిన ప్రభువుని గురించి మీరెరిగి యుండవలయును. మీకు అది సాధ్యము కాదు ... మీరు ''అది ఒకదానికొకటి విరుద్ధముగా నున్నది,''యని చెప్పుటలో ఆశ్చర్యము లేదు! ''అది గందరగోళముగా నున్నది!'' ఏలయనగా, విద్యావంతులకు మరియు ఇంకా అటువంటి ఇతరులకు మరుగుపరచుటకొరకే ఆ విధముగా ఆయన వ్రాసియున్నాడని దేవుడు చెప్పియున్నాడు. మరి ప్రజలు బలిపీఠముయొద్ద తమనుతాము సమర్పించు కొనినప్పుడు మరి అప్పుడు దేవుడు తనను మీకు బయలుపరచును.

ఇప్పుడిక్కడ లేఖనములలో ఈ బిరుదులను గురించి చెప్పబడియున్న ఒకే ఒక చోట మత్తయి 28:19 మాత్రమే.

**కాబట్టి మీరు వెళ్ళి తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు మరి సకల జాతులకు బోధించుడి:**

ఇప్పుడు మీరు బాప్తిస్మము పొందిన విధానము, ''తండ్రియొక్క నామమున, కుమారునియొక్క నామమున మరియు పరిశుద్ధాత్మయొక్క నామమున.'' యుండును. అది లేఖనములలో కూడా లేదు! అయితే ఇదిక్కడ యున్నది, ''సకల దేశములకు బోధించుడి, నామములో బాప్తిస్మమిచ్చుచు!'' ఇప్పుడు మీయొక్క బైబిలులో అది ''నామములలో'' అని అచ్చుట యున్నదా లేక ''నామములో'' అని చెప్పుచున్నదాయని చూడుడి.

ఇప్పుడు మీరు చెప్పవచ్చును ... ఇప్పుడు, ఇచ్చుట సమీప కాలమున ఒక కూటములో ఒక వ్యక్తి ''బైబిలులో ఒకదానికొకటి విరుద్ధముగా నున్నది!'' అని చెప్పెను, నేను అడిగాను, ''నీవు దానిని నాకు విశదీకరించిన బాగుండునని నేను కోరుచున్నాను. యేసు ఎందుకని జనులకు ఈ విధముగా చెప్పెను, తండ్రి యొక్కయు, కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి బాప్తిస్మమియ్యుడి, అని చెప్పియుండగా మరి పేతురు అపొస్త: 2:38లో 'యేసు క్రీస్తు' నామములో వారికి బాప్తిస్మమిచ్చెను. ''అది గనుక ఒకదానికొకటి విరుద్ధముగా లేనియెడల, నేను వేరే ఏ విరుద్ధమును చూచుట లేదు!'' అని చెప్పెను.

''ఎందుకనగా, నీవు సరియైన రీతిలో దేవుడిని అన్వేషించ లేనందువలననే.'' అని నేను చెప్పాను,

అతను అడిగెను, ''సహోదరుడు బ్రాన్హాం, నేను *ఈ విధముగానైనను* లేక *ఆ విధముగానైనను* బాప్తిస్మమిచ్చిన అది ఏదైనా బేధమును కలుగ జేయునా?'' అది నిశ్చయముగా వ్యత్యాసమును కలుగ జేయును, మరియు బైబిలు ద్వారా దానిని నేను నిరూపించెదను.

ఒకవేళ మోషేను గనుక ... పొదయొద్దకు రమ్మని మోషేతో దేవుడు చెప్పి, మరియు 'మోషే నీ పాదరక్షలను తీసివేయుము, నీవు పరిశుద్ధమైన స్థలములో నిలుచుకొని యున్నావు.'' అని చెప్పెను.



ముందే దేవుడు వారికి పరిశుద్ధాత్మను అనుగ్రహించి యున్నాడని నేను నమ్ముచున్నాను; మరి అప్పుడు పేతురు వారేమి చేయవలయునని వారికి చెప్పినప్పుడు వారు వెళ్ళి మరి అతడు చెప్పిన విధముగా చేసిరి. అది నిజము. ఇప్పుడు మీరేమి చేయవలెనో మీరెరుగుదురు. అవును నిజము; వరియు వెలుగు మీయొద్దకు తీసికొని రాబడినపుడు మీరు వెలుగులో నడచుటకు నిరాకరించిన యెడల, మీరు చీకటి వైపుకు మళ్ళుటకే అంగీకరించు చున్నారని అర్థమగును. దేవునియొక్క వాక్యమునకు ''ఉన్న విధముగానే అది యుండనిమ్ము,'' అని గొంతు చించుకొని బిగ్గరగా చెప్పు చున్నందుకు మీరు నన్ను క్షమించండి అని నేను మిమ్మల్ని అడుగను. లేదయ్యా. నేను మరల ''ఆమేన్,'' అని బిగ్గరగా అరచి చెప్పెదను. అది వాస్తవము. అవును అయ్యా.

**సహోదరుడు బ్రాన్హాం, ఎందుచేత యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము ఇయ్యవలెను? ''తండ్రి కుమారుడు పరిశుద్ధాత్మ,''కు బదులుగా ఎందుకని దానిని చేయుచున్నారు''?** ఏలయనగా, బైబిలు దానిని బోధించుచున్నది! అది మీకు తేటగా యున్నదా?

**సహోదరుడు బ్రాన్హాం, మీరు పాదములు కడుగుటకు గల కారణమేమి?**

ఏలయనగా బైబిలు దానిని బోధించుచున్నది. నేను సువార్తయంతటిని నమ్ముచున్నాను. అది సరి, ఇప్పుడు.

**మీరు చెప్పిన ఆ తప్పుడు బాప్తిస్మము గురించి ఏమిటి?**

అదియే అది. అది ఖచ్చితముగా అదియే. ఎక్కడైనను ... నిబంధన యంతటా చదవి చూచి మరి ఎచ్చటైనను ఒక్క వ్యక్తినైనను ఆ విధముగా కనుగొనుడి ...

ఇప్పుడు, ప్రియమైన జనులైన మిమ్ములను, మీయొక్క మనస్సులను నేను నొప్పించలేదు, నేను మిమ్ములను నొప్పించుటకు ఆశించుట లేదు. మీరు నమ్రతతో యుండవలయునని నేను కోరుచున్నాను మరియు ... ఈ విషయమును గురించి క్షుణంగా పరిశీలించి చూచి ఇది ఏ విధముగా మీకు ప్రత్యక్షమగుచున్నదో గ్రహించండి. పరిశుద్ధ గ్రంథము ప్రకారముగానే దానిని అన్వేషించి చూడవలెను. ఆ విధముగా

''మీరందరు వెళ్ళి ఈ విధముగా ... ఆయన అట్లు చెప్పలేదు, ఇప్పుడు, యేసు కొన్ని దినములకు ముందు నాతో మీరు వెళ్ళి మరియు తండ్రియొక్కయు, కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి బాప్తిస్మ మియ్యుడి.'' అని చెప్పెను, ఆత్మీయ సంబంధమగు ప్రత్యక్షతను పొందుకొనిన ఏ ఒక్క వ్యక్తియైనను దానిని చెప్పడు.

అతను చెప్పెను, ''మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము, ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు. ఈ వాగ్దానము మీకును, మీ పిల్లలకును, దూరస్థు లందరికిని, అనగా ప్రభువైన మన దేవుడు తనయొద్దకు పిలిచిన వారికందరికిని చెందును.'' అదే దానిలోనున్న అసలు సంగతి. అప్పుడు తాళపు చెవిలోనికి వెళ్ళి మరి దానికి తాళము వేసి బంధించెను, పరలోకమున కూడా తాళము వేసి బంధింప బడినది.

ఆ కారణము వలననే పౌలు యోహాను శిష్యులతో ''పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందుటకు మీరు మరల యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందవలయును.'' అని చెప్పెను.

దీనికి ముందు దానిని మీరెరుగరు, ఇప్పుడు మరి మీరు ఎరిగియున్నారు! హు! అది నిజము. అది మీకోసమే యున్నది. అది సత్యము. అయితే త్రిత్వము, త్రిత్వపు బాప్తిస్మము సంఘములో ఎచ్చటా కనుగొనలేము, అంతే కాదు నూతన నిబంధనలో ఎచ్చటా కూడా కనుగొనలేము, కాతోలిక్కు సంఘము ద్వారానే అటువంటిది ప్రవేశించినది మరియు ప్రొటస్టెంటు సంఘము దానికి దాసోహమై ఆమోద ముద్ర వేసినది. మీరు గనుక నిజమైన బాప్తిస్మమును తీసుకొనిన యెడల అనేకులు మీకు శత్రువులుగా మారుదురు. కాని సహోదరుడా, నిర్ణయమును గైకొని ఎన్నుకొనవలసిన వారు మీరే.

ఇప్పుడు ''సహోదరుడు బ్రాన్హాం, నేను తండ్రి కుమారుడు పరిశుద్ధాత్మ నామమున బాప్తిస్మము పొంది యున్నాను.' నేను పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొంది యున్నాను.'' అని మీరు చెప్పవచ్చును.

నేను మీయొక్క మాటను సందేహించను. మీ మాటలను సందేహించుటకు నాకు ఏ కారణము లేదు. నేను దానిని నమ్ముచున్నాను. వారు బాప్తిస్మము పొందుటకు



అతను, ''ఇప్పుడు ప్రభువా, నేను బహు వినయ విధేయతలను గలవాడిని. నా పాదరక్షలను విప్పుటకు కొంచెం ఇబ్బందిగా యున్నది, కావున నేను నా టోపిని మాత్రము తీస్తాను'' అని చెప్పెన. ఆయన ''టోపీ''యని ఎన్నడును చెప్పలేదు, ఆయన ''పాదరక్షలు!'' అని చెప్పెను మరియు బైబిలు చెప్పునది సత్యము. ఇప్పుడు ఒకవేళ ...

ఇచ్చట ఇది పది దినములు, ఇది ఆరోహణమై పోవుటకు. మరియు యేసు పైకి ఎత్తబడినపుడు, ఆయన తన శిష్యులతో మీరు లోకములోనికి వెళ్లి తండ్రి యొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు సమస్త జనులకు బోధించుమని వారికి ఆజ్ఞాపించెను. మరియు పది దినముల తరువాత ... వారు యెరూషలేమునకు వెళ్ళి పరిశుద్ధాత్మ వచ్చు వరకు మేడ గదిలో ఎదురుచూచు చుండిరి. మరటు పిదప వారు ప్రసంగించుటకు ప్రారంభించి మరి ఆ విధముగా నుండగా ... వినిన వారు అడిగిరి, ''రక్షింపబడుటకు మేమేమి చేతుము?''

''మీలో ప్రతియొక్కరును మారుమనస్సు పొంది, యేసుకీస్తు నామమున బాప్తిస్మము పొందుడి.'' అని పేతురు చెప్పెను.

అటు పిమ్మట అతను కొర్నేలి ఇంటికి వెళ్ళి ''మారుమనస్సు పొంది మరి యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి.'' అని చెప్పెను.

అతను వెళ్ళి మరి అదివరకే కొందరు జనులు బాప్తిస్మము పొంది యుండుటను కనుగొని మరి వారిని ''మీరు మరల యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము నొందవలయును.'' అని అడిగెను.

మరియు సమరయకు వెళ్ళి ''యేసు క్రీస్తు నామమున వారికి బాప్తిస్మ మియ్యుడి.'' అని చెప్పెను.

ఒక్కసారి కూడా ఆ బిరుదులు ఏ ఒక్క వ్యక్తిపైనా కూడా ప్రయోగించి పిలువబడలేదు! ''ఇప్పుడు, అట్లైనయెడల అక్కడ విరుద్ధముగా నున్నదని,'' మీరు చెప్పవచ్చును. కాదు అట్లు కానే కాదు. ఇప్పుడు పరిశుద్ధాత్మను అడుగుడి మరి ఆయన మీకు బయలుపరచుటను గమనించుడి. మీ హృదయమును తెరవుడి.

ఇప్పుడు మీరు విచారింపకముందు కలిగెడు ప్రతికూలాభిప్రాయమును పట్టుకొని యుండవద్దు. మీరు గనుక అట్లున్నయెడల, దేవుడు మీతో మాట్లాడడు. అయితే మీరు తప్పుడు అభిప్రాయమును పట్టుకొనక, 'నేను నిజముగా సత్యమునకై ఎదురు చూచుచున్నాను, సహోదరుడు బ్రాన్హాం.'' అని చెప్పుడి.

యేసు శిష్యులతో ''వెళ్ళి దీనిని చేయుడి,'' అని చెప్పగా, మరి వారు వెళ్ళి ఇచ్చట వేరే భిన్నమైన కార్యమును చేసియుండగా, అయినప్పటికిని దేవుడు పోనీలే ఫరవాలేదని పరిశుద్ధ గ్రంథమునంతటియందు వారిని ఆశీర్వదించెనా, అప్పుడు యేసు వారిని చేయకూడదని చెప్పిన పనిని వారు చేసినట్లుగా అర్థమగునా? వారు గనుక అట్లు చేసియున్న యెడల, వారు దేవునియందు అవిధేయులగుదురు. మరి దేవుడు ఎన్నడూ వారి అవిధేయతను ఘనపరచడు. ఆయన గనుక వారు అవిధేయతగా చేసినప్పటికిని వారిని ఘనపరచినయెడల, ఆయన హవ్వను కూడా ఘనపరచి మరి ప్రారంభములో సమస్త కార్యమును నిలిపియుండును. దేవుడు దేనినైనను చెప్పిన యెడల, ఆయన తన వాక్యమును కాపాడుకొనవలయును; ఆయన సర్వాధికారి. కావున అట్లైనయెడల ఒకవేళ పేతురు తప్పు చేసియుండిన యెడల ...

''ఓ,'' చెప్పెను, ''అదియే అపొస్తలులు చెప్పిరి.'' ఒక వ్యక్తి చెప్పెను, ''అది అపొస్తలులు చెప్పినది. నేను యేసు చెప్పినట్లుగానే చేయబోవుచున్నాను.''

''మంచిది, యేసు వారికి చేయవద్దనిన దానిని అపొస్తలులు చేసినయెడల మరదేమగును? మరియు ఈ బైబిలును వ్రాసిన అపొస్తలులు ... పౌలు వీటినన్నిటిని వ్రాసెను, మరియు వారు మరల బాప్తిస్మము పొందునట్లుగా పౌలు చేసెను. మరియు ఈ నూతన నిబంధనలోని అధిక భాగమును పౌలు వ్రాసియున్నయెడల, మీరు అతను వ్రాసిన పరిశుద్ధ గ్రంథమును గలవారిగా యుండి, దానినే చదువుటకు ఏ విధముగా ప్రయత్నించు చున్నారు?

మనము దీనిని ఇప్పుడున్న విధముగానే నుంచెదము. నిజముగా జ్ఞానము కలిగియున్న వారిని వాక్యము ఏమి చెప్పుచున్నదోయని చూడండి. ఇప్పుడిది, అభ్యసించుటకుగాను, దేవుని వాక్యమును మీరు తెలిసికొనుటకుగాను.

ఇప్పుడు, యేసు అతనితో, ''తండ్రియొక్కయు, కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మయొక్కయు నామమున,'' బాప్తిస్మమునియ్యుడని చెప్పియుండగా పేతురు



దానిని నేను బంధించెదను; నీవు దేని విప్పుదువో నేను దానిని విప్పెదను. మరియు నీవు ఏమి చేసినను, పరలోకమందు దానిని నేను గుర్తించెదను.'' అని చెప్పెను, ఆయన గనుక తన వాక్యమును లేక తన మాటను కాపాడుకొను వ్యక్తియైన యెడల, ఆయన తన వాక్యమును కూడా కాపాడుకొనును!

మరిచ్చట అతను ఇక్కడ నిలుచుకొని యున్నాడు, పరిశుద్ధాత్మ మొట్టమొదటి సారిగా క్రుమ్మరింపబడెను. మరియు పేతురును ''రక్షింపబడుటకు మేమేమి చేయ వలయును?'' అని వారు అడిగిరి.

''గమనించుడి, రాజ్యములోనికి మొట్టమొదటి సారిగా నీవు తాళపు చెవిని ఉపయోగించు చున్నావు. యేసు కొద్ది దినములకు ముందు, పది దినములకు ముందు నీతో చెప్పెను, 'వెళ్ళి తండ్రియొక్కయు, కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి జనులకు బాప్తిస్మమియ్యుము.' నీవు ఏమి చేయబోవు చున్నావు? అయితే ఆయన నీకు తాళపు చెవులను ఇచ్చెను. ఏలయనగా, నీవు ఒక ఆత్మీయ బయలుపాటును పొందుకొని యున్నావు! ఏలయనగా, నా సంఘము దానిపై కట్టబడును మరియు పాతాళలోక ద్వారములు దానియెదుట నిలువనేరవు.'''

మరియు మీయొక్క నియమములను మరియు సిద్ధాంతములను మీరు గైకొనుచు మరియు మీ ఇష్టానుసారమైన వాటిని మీరు స్వీకరించండి కాని అవి ఘోరముగా విఫలమైపోవును. అయితే జీవముగల దేవుని శక్తి కొనసాగిపోవుచూ నుండును, నిత్యములోనికి సాగిపోవును. రేడియమ్ చాఅలవలె ఆమె ముందు కొనసాగిపోవుచూ యుండును, గమనించుడి, ముగింపే లేదు.

'పేతురు, నీవు నీయొద్ద తాళపు చెవులను కలిగియున్నావు. నీవు ఇచ్చట ఏమి చేసినను, దేవుడు పరలోకములో దానిని గుర్తింపవలయును.'' అది నిజమేనా? పేతురు, నీవేమి చెప్పుచున్నావు? ''రక్షింపబడుటకు మేమేమి చేయవలయును?''

పేతురు చెప్పెను ... వెళ్ళి ''మరియకు స్తోత్రములు,'' అని చెప్పవద్దు, అసలు అటువంటిది ఎచ్చటా లేదు. వెళ్ళి ఒక నోవేనా ప్రార్థన చేయవద్దు. వచ్చి కరచాలనము చేసి మరియు మీ పేరును సంఘపు సభ్యత్వపు పుస్తకములో నమోదు చేసుకొనవద్దు మరియు నీపై నీళ్ళు చిలకరించుకొన వద్దు; అలాంటిది ఏదీ లేదు. అది కాథొలిక్కుల మత సిద్ధాంత మార్గము మరియు దానికి ప్రొటెస్టెంట్‌వారు దాసోహమనుచున్నారు.

వారిని వేచి యుండమని వారితో చెప్పెను, ఆ సమయమున ఆత్మీయ సంబంధమైన రాజ్యము వారికి తండ్రి మరల నిచ్చును. వారు యెరూషలేము నగరమునకు వెళ్ళి మరి అచ్చట పది దినములును పది రాత్రులును ఎదురు చూచుచుండిరి, మరి ఆకస్మాత్తుగా, పరిశుద్ధాత్మయొక్క బాప్తిస్మము, దేవునియొక్క రాజ్యము, వారిపైకి శక్తితో దిగి వచ్చెను. అది నిజమేనా?

విద్యలేని పామరుడైన పేతురుని ఇప్పుడు గమనించండి! తన పేరును కూడా సంతకము వేయలేని పామరుడు (ఒక పోపా? అవును, ఒక పోపు), ఒక చిన్న చెక్క పెట్టెపై లేదా అటువంటి ఒక పెట్టెపైన దేనిపైనో నిలబడుకొని ప్రసంగించుటకు ప్రారంభించెను. అతను చెప్పెను, యూదయ మనుష్యులారా, యెరూషలేములో కాపురమున్న సమస్త జనులారా, దీనిని మీరెరుగుదురు గాక! చెవియొగ్గి నా మాటలు వినుడి. మీరు ఊహించునట్లు వీరు మత్తులు కారు, ప్రొద్దు పొడిచి జామయిన కాలేదు. యోవేలు ప్రవక్తద్వారా చెప్పబడిన సంగతి యిదే, ఏమనగా .....

అంత్య దినములయందు నేను, మనుష్యులందరిమీద నా ఆత్మను కుమ్మరించెదను మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచించెదరు, మీ యౌవ్వనులకు దర్శనములు కలుగును, మీ వృద్ధులు కలలు కందురు. ఆ దినములలో నా దాసుల మీదను నా దాసురాండ్రమీదను నా ఆత్మను కుమ్మరించెదను గనుక వారు ప్రవచించెదరు. పైన ఆకాశమందు మహత్కార్యములను, క్రింద భూమి మీద సూచక క్రియలను, రక్తమును అగ్నిని పొగ ఆవిరిని కలుగ జేసెదను.'' అతను ఆ విధముగా చెప్పుకొనుచు పోవుచు దావీదును గురించియు మరియు ఇతర అనేక విషయములను గురించి మాట్లాడెను. మరియు ఈ విమర్శికులు అచ్చట నిలుచుకొని ...

అప్పుడు, ''మనుష్యులారా మరియు సహోదరులారా, రక్షింపబడుటకు మేమేమి చేయవలయును?''

''ఓ, పేతురు చాలా జాగ్రత్తగా నుండుము, ఇప్పుడు తాళపు చెవులు నీయొద్ద వ్రేలాడుచున్నవి'' అది నిజమేనా? మొదటి సువార్త వర్తమానము!

యేసు, దానికి కొన్ని దినములకు ముందు, ఆయన సిలువ వేయబడుటకు ముందు, 'పేతురు, నేను నీకు తాళపు చెవులను ఇచ్చెదను. నీవు దేనిని బంధించెదువో



యేసు క్రీస్తు నామమున బాప్తిస్మమిచ్చి యుండినయెడల, అతను యేసు చెప్పిన దానికి విరుద్ధముగా చేసినవాడగును. అది నిజమేనా? ఇప్పుడు అక్కడ ఏదో ఒక కార్యముండవలయును. ఇప్పుడు మనము దానిని కనుగొనెదము, మరియు పరిశుద్ధాత్మ దానిని మనకు చూపించవలయునని అడిగెదము. ఇప్పుడు మొదటిగా, మనము మత్తయి 28:19 లేఖన వచనములను తీసికొనెదము.

**కాబట్టి మీరు వెళ్లి ... తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామమున వారికి బాప్తిస్మమిచ్చుచు సకల జాతులకు బోధించుము:**

మీయొక్క బైబిలులో చూచి మరి అది ''తండ్రియొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములలో,'' అని చెప్పియున్నదాయని చూడుడి. ''తండ్రియొక్క నామములో, కుమారునియొక్క నామములో, పరిశుద్ధాత్మయొక్క నామములో,''అని అది చెప్పియున్నదా? ''నామములో!''అని అది చెప్పియున్నది, అది సరియేనా? మంచిది, ''నామము'' యనునది ఏకవచనము. అది సరియేనా? సరి, మరి ఏ నామములో ఆయన వారిని బాప్తిస్మ మియ్యుడని కోరెను, తండ్రియొక్క నామములోనా, లేక కుమారునియొక్క నామములోనా, లేక పరిశుద్ధాత్మయొక్క నామములోనా? ఆయన చెప్పెను, **''నామములో!''**. మంచిది, తేటగా చెప్పవలయుననిన, వాటిలో ఏ ఒక్కటి కూడా ఒక నామముగా పరిగణించబడదు. ఒక నామము కాదు.

ఇచ్చట ఎందరు తండ్రులు కలరు, మీ చేతులను చూడనిమ్ము. అది మంచిది. మీలో ఎవరికి ''తండ్రి'' యని పేరు కలదు? *తండ్రి* యనునది ఒక పేరు కాదు; *తండ్రి* యనునది ఒక ''బిరుదు.'' ఇచ్చట ఎందురు కుమారులు కలరు? నిశ్చయముగా, ప్రతి వ్యక్తియును, ప్రతి పురుషుడును వారందరు కుమారులే. సరి, ఇచ్చట మీలోనున్న ఎవరికైనను ''**కుమారుడు**,''యను పేరు కలదా? అది ఒక పేరు కాదు; అది ఒక బిరుదు. అది సరియేనా? అది ఒక పేరు కాదు; అది ఒక బిరుదు. సరి, మీలో ఎవరికైనను ''మానవుడు'' (Human)యని పేరు పెట్టబడి యున్నదా? ఇచ్చట ఎందురు మానవులు కలరు? మీరందరును మానవులే. సరి, మీలో ఎవరికైనా ''మానవుడని'' పేరు కలదా? ఆ విధముగా ఏదీ లేనే లేదు; అదియే మీరు. పరిశుద్ధాత్మ ఒక పేరు కాదు; ఇది అదియే. నేను ఒక మానవుడిని. మరి ఆ విధముగానే తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మయనునవి ఒక 'పేరు'' కాదు; అవి ఒక పేరుకు చెందిన మూడు **బిరుదులు** మాత్రమే.

ఇప్పుడు చాలా జాగ్రత్తగా వినండి: ఏమిటి ... ఇచ్చట చూడండి! నేను చిన్న పిల్లలకు చెప్పు విధముగా దీనిని చెప్పుచున్నాను. మీరు చెప్పినా కూడా మంచిదే, ఒక పుస్తకమును మీరు చదువుచుండగా, ఆ కథ పుస్తకములో ఈ విధముగా యున్నది, ''జాన్ మరియు మేరి పిదప ఆనందముగా జీవించిరి.'' మరి మీరు ఆశ్చర్యపడెదరు, ''జాన్ మరియు మేరి ఎవరు?'' మంచిది, జాన్ మరియు మేరి అనేవారు ఎవరని తెలుసుకోవాలనుకుంటే అందుకు గల ఒకే మార్గము, ఆ కథను మొదటినుండి చదువుకుంటూ రావలసిందే. అవును కదా?

మంచిది, యేసు ఇక్కడ, ''తండ్రియొక్కయు, కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మయొక్కయు నామమున బాప్తిస్మము,'' ఇవ్వమని చెప్పినయెడల, మరి తండ్రి ఒక పేరు కాదు, మరియు కుమారుడు ఒక పేరు కాదు మరియు పరిశుద్ధాత్మ ఒక పేరు కాదు, ఏమిటి, ఈ వ్యక్తి ఎవరు? ఆయన ఎవరనే దానిని మనము తెలిసికొన వలయును. ఇప్పుడు చేయవలసిన శ్రేష్టమైన కార్యమేదనగా ... మత్తయి చివరి అధ్యాయము, చివరి వచనము. మనము మత్తయి ఒకటవ అధ్యాయమునకు త్రిప్పి మరి మొదటి వచనములను చదువుచు ప్రారంభించెదము, ఈ తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ ఎవరని కనుకొనెదము. ఇప్పుడు అక్కడయున్న పిల్లలకొరకై నేను దీనిని చేయగోరుచున్నాను, కావున వారు కూడా దీనిని అర్థము చేసుకొనగలుగుతారు.

మొదటి కార్యముగా, ఇది తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మయను ''త్రిత్వము,''ను గురించి మిమ్ములను తేటపరచును. (సహోదరుడు బ్రాన్హాం మూడు కార్యములను గురించి వివరించు చున్నాడు - సంపా.) ఇప్పుడు మొదటిగా, బైబిలులో త్రిత్వమును గురించి ఎచ్చట కూడా చెప్పినట్లుగా లేదు. ఒకవేళ మీరు గనుక ఎచ్చటైనా ఉన్నట్లుగా కనుగొని యుండినయెడల దానిని నాకు చూపించుడి. అటువంటి కార్యమేదియును లేదు. అది కాతొలిక్కుల తప్పుడు చర్య మరి ప్రొటెస్టెంట్లైన మీరు దానికి తలవంచుచున్నారు. ఇప్పుడు గమనించుడి. *ఇదేమిటి?* నేను అడిగాను ఇది ఎవరు? తండ్రి. ఇది ఎవరు? కుమారుడు. మరి ఇది ఎవరు? (సంఘము చెప్పుచున్నది, ''పరిశుద్ధాత్మ!'' - సంపా.) ఇప్పుడు, తండ్రియైన ఆయన ఎవరికి తండ్రిగా యున్నాడు? కుమారునికి. అది సరియేనా? ఇప్పుడు, ఇది యేసు యొక్క తండ్రి. ఇప్పుడు దానినంతా మిళితము చేసి గందరగోళం చెందవద్దు. ఇప్పుడు *ఇదిక్కడ తండ్రి, ఇది కుమారుడు, మరి ఇది పరిశుద్ధాత్మ.* అది సరియేనా? ఇప్పుడు జనులు ఈ విధముగా చెప్పుచున్నారు, 'వేర్వేరుగా యుండు ముగ్గురు వ్యక్తులుగా,



చెప్పుచున్నది, ''పరలోకరాజ్యము మీలో నున్నది ... '' నేను చెప్పుచున్న భావమేమనగా ''దేవునియొక్క రాజ్యము,'' నన్ను క్షమించండి. ''రాజ్యము మీలో నున్నది.''

ఇప్పుడు ఆయన చెప్పెను, ''నిలబడికొనియున్న వారిలో కొంతమంది దేవునియొక్క రాజ్యము శక్తితో వచ్చుట చూచు వరకు మరణము రుచి చూడరు.'' మరియు దాని తరువాత కొన్ని దినములకు పిదప పెంతెకొస్తు. చూశారా? ''ఇక్కడ నిలబడికొనియున్న వారిలో కొంతమంది,'' అక్కడున్న వారిలో ... ఆయన దానిని చెప్పుచున్నప్పుడు, ''ఇక్కడ నిలబడికొనియున్న వారిలో కొంతమంది,'' ఆయన రూపాంతరము చెందెను, ''దేవునియొక్క రాజ్యము శక్తితో వచ్చుటను చూచు వరకు మీరు మరణమును చూడరు.''

బైబిలు చెప్పుచున్నది, ''రాజ్యము మీలోపల నున్నది.'' యేసు మరణము నుండి లేచినపుడు మీకు గుర్తున్నదా, ఆయన తన ప్రక్కనే పాతాళము మరియు మరణముయొక్క తాళపు చెవులను కలిగియుండెను, రాజ్యముయొక్క తాళపు చెవులు కాదు, ఆ తాళపు చెవులు సంఘమునకు ఇవ్వబడినది. ఇప్పుడు పేతురు తాళపు చెవులను కలిగియుండెను. యేసు ఆయనయొక్క వాక్యమును కాపాడు కొనునని మీరు నమ్ముచున్నారా? ఆయన గనుక ఆ విధముగా కాపాడుకొనని యెడల ఆయన దేవుడు కాడు! అది అంతే. ఇప్పుడు ఆయన చెప్పెను, ''పేతురు, రాజ్యమునకు తాళపు చెవులను నేను నీకు ఇచ్చెదను,'' ఇంకొక మాటలో చెప్ప వలయుననిన, ''పరిశుద్ధాత్మయొక్క తాళపు చెవులను ఇచ్చెదను. నీవు భూలోక మందు దేని బంధించెదువో, నేను పరలోకమందు దానిని బంధించెదను.''

వారు ఎటువంటి ఒక తప్పును చేసితిరో ఇప్పుడు గమనించుడి, బయటికి వెళ్లి మరి పాపములను క్షమించటము మరియు అటువంటి క్రియలను వారు చేయుచున్నారు. ఎటువంటి ఒక తప్పుడు కార్యమది! మనము చూచెదము. వారు తాళపు చెవులను అతనిపై నుంచిరి. ఇప్పుడు ఆయన తన ముఖమును తిన్నగా పెంతెకొస్తు ... లేక సరిగ్గా తిన్నగా యెరూషలేము తట్టుకు త్రిప్పి యుండెను.

ఆయన సిలువవేయబడి, మృతిచెంది మరియు మూడవ దినమున లేచెను, లేచి భూమిమీద మనుష్యుల మధ్య నలుబది దినములు యుండి, పరలోకమునకు పైకెక్కి పోయెను. వారిపైకి దేవునియొక్క రాజ్యము వచ్చుట వారు చూచు వరకు

సంఘము దేవునియొక్క దైవిక బయలుపాటుపై కట్టబడి యున్నది. ''రక్త మాంసములు దీనిని నీకు బయలుపరచలేదు, పేతురు, అయితే పరలోకమందున్న నా తండ్రి నీకు దీనిని బయలుపరచియున్నాడు. మరియు ఈ బండపై, అనగా దేవుని వాక్యముయొక్క ఆత్మీయ బయలుపాటుపై, నేను నా సంఘమును కట్టెదను, మరియు పాతాళలోక ద్వారములు దానియెదుట నిలువనేరవు.''

అందువలననే, లూథరు, మెతడిస్టు, మరియు మీరు ఏమైనను, ఏ విధమైన పెంతెకొస్తులైనను మరియు మీరేమైనను అది ఎటువంటి భేదమును కలిగించదని నేను చెప్పుచున్నాను. దేవునియొక్క సంఘము ప్రేరేపణయొక్క శక్తితో ముందుకు కొనసాగిపోవుచున్నది, మరియు ఆమె ఇంకా ఒక్కొక్క అడుగుగా ముందుకు కొనసాగిపోవుచునే యున్నది. మరియు ఏ స్థాపన సంఘ శాఖ దానిని ఆటంకపరచ జాలదు. ప్రపంచములో ఏదీ కూడా దానిని అడ్డగించజాలదు. ''ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దానియెదుట నిలువనేరవు.'' ఆత్మీయముగా, బయలుపడిన సత్యము!

ఇప్పుడు తరువాత విషయమును గమనించుడి, ఆయన చెప్పెను, ''మరియు నీవు సీమోను మరి నేను నీకిచ్చెదను,'' ఏలయనగా అతడికి ఆత్మీయముగా బయలుపడిన సత్యమును పొందుకొని యుండెను. ఆ కారణము వలననే తండ్రి, కుమారుడు, మరియు పరిశుద్ధాత్మలకును మరియు ప్రభువైన యేసుక్రీస్తు నామమునకు గల బేధమును అతను ఎరిగియుండెను. అతను ఒక ఆత్మీయ బయలుపాటును పొందుకొని యుండెను. ఈ రాత్రి మీరు గ్రహించుచున్నది కూడా అదియే, అక్కడే పరిశుద్ధాత్మ దానిని మనకు తెరచి చూపించుచున్నది.

ఆయన చెప్పెను, ''నీవు సీమోనువు, మరియు నీకు పరలోక రాజ్యముయొక్క తాళపు చెవులు ఇచ్చెదను. మరియు నీవు భూలోకమందు దేని బంధించుదువో అది పరలోకమందును బంధింపబడును, భూలోకమందు దేని విప్పుదువో అది పరలోకమందును విప్పబడును.'' దానిని ఆయన చెప్పియుండలేదా? సరి. మత్తయి 16వ అధ్యాయము, ''నీవు భూలోకమందు దేని బంధించుదువో అది పరలోక మందును బంధింపబడును. నీవు భూలోకమందు దేని విప్పుదువో అది పరలోక మందును విప్పబడును. మరియు నేను నీకు తాళపు చెవులు ఇచ్చెదను'' (ఏమిటి?) ''పరలోకరాజ్యపు తాళపు చెవులు.'' పరలోకరాజ్యము ఏమిటి? పరిశుద్ధాత్మ! బైబిలు



మూడు వేర్వేరు దేవుళ్ళు, మూడు వేర్వేరు వ్యక్తిత్వములు.'' దానిని యూదులు గ్రహించలేకుంటలో ఆశ్చర్యము లేదు! అది సరి.

మత్తయి 1వ అధ్యాయము, యేసు క్రీస్తు వంశావళితో ప్రారంభమగుచున్నది, ''అబ్రాహాము ఇస్సాకును కనెను, ఇస్సాకు యాకోబును కనెను,'' మరి ఆ విధముగా క్రిందవరుకు చూచుకుంటూ వచ్చిన, 18వ వచనము వరకు క్రింద వరుకు వెళ్ళు చున్నది.

**యేసుక్రీస్తు జననవిధ మెట్లనగగా ...**

ఇదిగో ఇక్కడ 18వ వచనము.

**యేసుక్రీస్తు జననవిధ మెట్లనగా ...** (మీ బైబిలుతో నన్ను వెంబడించుడి) **... యేసుక్రీస్తుయను ఈ వ్యక్తి జననవిధ మెట్లనగా: ఆయన తల్లియైన మరియ యోసేపునకు ప్రధానము చేయబడిన తరువాత ... ఆమె గర్భవతిగా ఉండెను ...** (తండ్రియైన దేవుడా?)

దానిని నేను సరిగ్గానే చదివేనా? అదేమి చెప్పుచున్నది? (సంఘము చెప్పు చున్నది, ''పరిశుద్ధాత్మ!'' - సంపా.) ఆమె ఎవరి వలన గర్భవతియాయెను? (''పరిశుద్ధాత్మ.'') ఈ వ్యక్తినే ఆయనయొక్క తండ్రియని ఎవరో చెప్పితిరని నేను తలంచుచున్నాను? బైబిలు ఈ వ్యక్తే ఆయనయొక్క తండ్రియని చెప్పుచున్నది.

**... ఆమె పరిశుద్ధాత్మ వలన గర్భవతిగా ఉండెను.**

ఇప్పుడు మీరు ఏ విధమైన బిడ్డను కలిగియున్నారు? మరి దేవుడే తన తండ్రియని యేసు తేటతెల్లగా చెప్పెను. అది నిజమేనా? దేవుడే తన తండ్రి! మంచిది, అట్లైనయెడల, దానితో పరిశుద్ధాత్మకు గల సంబంధమేమిటి? బైబిలు పరిశుద్ధాత్మే ఆయనయొక్క తండ్రియని చెప్పుచుండగా, మరి యేసు దేవుడే, ఆయనయొక్క తండ్రియని చెప్పెను; మరి దేవుడే ఆయనయొక్క తండ్రియని మీరు చెప్పుచున్నారు, మరిప్పుడు బైబిలు ఇచ్చట ఈ విధముగా చెప్పుచున్నది. ముగ్గురు లేక ఇరువురు వేర్వేరు వ్యక్తులు అక్కడున్న యెడల దేవునికి దానితో ఏ సంబంధము లేదు. పరిశుద్ధాత్మ ఆయనయొక్క తండ్రి.

ఇప్పుడు మనము ఇంకొద్దిగా ముందుకు వెళ్ళి చదివెదము.

**ఆమె భర్తయైన యోసేపు నీతిమంతుడై యుండి ఆమెను అవమానపరచనొల్లక రహస్యముగా ఆమెను విడనాడ ఉద్దేశించెను.**

**అతడు ఈ సంగతులను గూర్చి ఆలోచించుకొనుచుండగా, ఇదిగో ప్రభువు దూత స్వప్నమందు అతనికి ప్రత్యక్షమై దావీదు కుమారుడైన యోసేపూ, నీ భార్యయైన మరియను చేర్చుకొనుటకు భయపడకుము, ఆమె గర్భమున ధరించినది పరిశుద్ధాత్మ వలన కలిగినది.** (తండ్రియైన దేవుడు కాదు; పరిశుద్ధాత్మయైన దేవుడు!)

మీయొక్క త్రిత్వముయను భావము ఎచ్చటికి వెళ్ళుచున్నదో చూశారా? అది యేసును ఒక అక్రమ సంతానములో జన్మించినవానిగా చేయుచున్నది. నిశ్చయముగా. అది ఒక తప్పుడు చర్యగా యగుచున్నది! దానికి లేఖన ఆధారము లేదు. ఇప్పుడు తండ్రియైన దేవుడు, పరిశుద్ధాత్మయైన దేవుడు ఒకే వ్యక్తియని మీరు అంగీకరించక పోయినయెడల యేసుకు ఇద్దరు వేర్వేరు తండ్రులు యున్నట్లుగా యగుచున్నది. అది ఆ విధముగానే యగుచున్నది కదూ! అవును నిజము. పరిశుద్ధ గ్రంథము ఇలా చెప్పుచున్నది. "పరిశుద్ధాత్మ ఆయన తండ్రియని," మరియు బైబిలు చెప్పుచున్నది, "దేవుడు ఆయనయొక్క తండ్రియని." ఇప్పుడు ఎవరు ఆయన యొక్క తండ్రి? పరిశుద్ధాత్మయు మరియు దేవుడు ఒకే ఆత్మగా యున్నారు; అది ఒకే కార్యముగా నున్నది.

**... అని ప్రభువు తన ప్రవక్తద్వారా పలికిన మాట నెరవేరునట్లు ఇదంతయు జరిగెను.**

**... ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును మరి వారు ...** (ఈ ఒకటి)

**... వారు ఆయనకు యేసు అను పేరు పెట్టుదురు, ఏలయనగా తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును.**

**పలికిన మాట నెరవేరునట్లు ఇదంతయు జరిగెను ...**

**... మరియు అతని పేరు ఇమ్మానుయేలు అని పిలువబడును, దానికి భాషాంతరమున దేవుడు మనకు తోడని అర్థము.**

ఇప్పుడు తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ అనేవి ఏమిటి? పేతురు తప్పు చేసెనా? యేసు అతనికి ఏమి చెప్పెనో దానినే పేతురు చేసెను. అవి మూడు బిరుదులు తప్ప మరేమియూ కాదు.



వారికి వారే చెప్పుకొనెదరు, మరియు మీరు దానిని నమ్ముచున్నారా! మరి దానినే వారు చెప్పుచున్నారు, మరి వారు చేసేదే సరైనదని వారు చెప్పుకొనుచున్నారు. ప్రొటస్టెంటు సంఘము వారు కూడా దానికి అమోదము తెలుపుచున్నట్లుగా వారి శిరస్సులను వారి ముందు వంచుచున్నారు. అయితే లేఖనముల ప్రకారము, మరి దానిలో ఒక్క ఔన్స్ కూడా లేఖనములో లేదు.

వారు యేసుక్రీస్తు నామమున మరల బాప్తిస్మము పొందవలసి యుండెను.

ఇప్పుడు వినండి, ఇప్పుడు త్వరగా, కావున మనము తిన్నగా ... ఈ ప్రశ్నలపై ఎక్కువ సమయము మిమ్ములను ఉంచాలని నేను ఆశించుట లేదు. చూడుడి, యేసు రూపాంతరపు కొండనుండి ఆయన శిష్యులతో దిగి వచ్చిన దినమున, ఆయన అడిగెను, "మనుష్య కుమారుడెవడని జనులు చెప్పుకొనుచున్నారు, మరియు వారేమి చెప్పుచున్నారు?"

"కొందరు 'బాప్తిస్మమిచ్చు యోహాననియు, కొందరు ఏలీయా అనియు, కొందరు ఒక ప్రవక్త అనియు ఛెప్పుచున్నారు."

ఆయన అడిగెను, "మీరైతే నేను ఎవడని చెప్పుకొనుచున్నారు?"

అందుకు పేతురు "నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తు" అని చెప్పెను.

ఆయన చెప్పెను, "సీమోను బర్‌యోనా, నీవు ధన్యుడవు," చెప్పెను, "రక్త మాంసములు దీనిని నీకు బయలుపరచలేదు. నీవు దీనిని ఏదో ఒక సంఘములో నేర్చుకొనలేదు, ఏదో ఒక సెమీనరిలో దీనిని నీవు నేర్చుకొనలేదు. అయితే నా తండ్రి నీకు బయలుపరచి యున్నాడు, మరియు ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళ ద్వారములు దానియెదుట నిలువనేరవు."

ఇప్పుడు, కాతొలిక్కు సంఘము చెప్పుచున్నది, "ఆ బండ పేతురు అని. వారు అక్కడ ఒక బండను కలిగియుండిరి, అదింకా వాటికన్ నగరమునకు క్రిందే యున్నది." అది యెరూషలేములోను లేక పాలస్తీనా దేశములోను యుండెను. మరియు వారు అదియే ఆ బండ అని చెప్పిరి.

మరి ప్రొటెస్టెంట్ సంఘము "అది పేతురు తప్ప వేరేమీ కాదు. దానిపైనే మేము సంఘమును కట్టితిమి." అని చెప్పుచున్నది. మరి అది గనుక అట్లైనయెడల, కొద్ది దినములకు పిదప అది వెనుక జారెను. మరి అది ఆ విధముగా కాదు.

వినండి! యేసుక్రీస్తుకు బాప్తిస్మమునిచ్చిన అదే వ్యక్తియైన బాప్తిస్మమిచ్చు యోహాను ద్వారా మీరు బాప్తిస్మము పొందియున్నయెడల ఏమి? అతడు ఒక పరిశుద్ధ వ్యక్తి, యేసు అతనిని గురించి ఇట్లు చెప్పియున్నాడు, ''స్త్రీలు కనినవారిలో బాప్తిస్మమిచ్చు యోహానుకంటె గొప్పవాడు పుట్టలేదు.'' ప్రవక్తలందరికన్నను ప్రధానుడు అతనే. అతను యేసును నీళ్ళలోనికి నడిపించి మరి ఆయనకు యోర్దానులో బాప్తిస్మమిచ్చెను. సహోదరుడా, నేను గనుక యోహాను ద్వారా బాప్తిస్మము పొందియున్న యెడల, నేను దానిని గురించి చాలా ఆనందించి యుండెడి వాడిని. అది సరియేనా?

అయితే పౌలు మరలా ఈ విధముగా చెప్పుచున్నాడు, ''అది ఇప్పుడు క్రియ చేయదు!'' చెప్పెను, ''మీరు మరల బాప్తిస్మము నొందవలయును.''

''ఓ, మేము బాప్తిస్మమున మునిగియున్నాము, పౌలా! మేము యోహాను ద్వారా యోర్దాను నదిలో ముంచబడియున్నాము.''

అతను చెప్పెను, ''అది ఇప్పుడు క్రియచేయదు. మీరు మరల బాప్తిస్మము పొందవలయును.''

''ఎట్లు?''

చెప్పెను, ''యోహాను మారుమనస్సు విషయమై బాప్తిస్మమిచ్చెను. ఇది పాప క్షమాపణ నిమిత్తమైనది మరియు యేసు క్రీస్తు నామమున తప్పనిచ్చి, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున కాదు.'' మరియు వారు యేసు క్రీస్తు నామమున మరల బాప్తిస్మము పొందవలసియుండెను.

బైబిలులో ఏ ఒక్క చోటైనను గాని, లేక చరిత్ర యంతటా చివరి అపొస్తలుడు మరణించిన పిదప మొదటి ఆరు వందల సంవత్సరముల వరకు, యేసు క్రీస్తు నామమున తప్పనిచ్చి వేరే ఏ మార్గమునైనను బాప్తిస్మము ఇచ్చి యున్నారా?

మరియు మీరు కోరు ఏ ఒక కాతొలిక్కు యాజకుడినైనను అడుగండి, ఎవరు బాప్తిస్మమును మార్చినారని వారిని అడుగండి, మరియు వారేమి మీకు చెప్పెదరో చూడండి. వెళ్ళి వారియొక్క కాతొలిక్కు పాఠ్యక్రమము (Catechism)ను తీసికొని చదువండి; వారు చెప్పెదరు, ''నిశ్చయముగా, ప్రొటెస్టెంటులలో కొందరు మాయొక్క బాప్తిస్మమునకు అంగీకరించుట వలన రక్షింపబడెదరు.'' వారు దానిని మార్చివేసిరి. బాప్తిస్మమును మార్చుటకు శక్తియు మరియు అధికారమును వారు కలిగియున్నట్లుగా



నేను ఒక వాక్యపరిచారకుడిని, మరియు నన్ను ఒక తండ్రిగాను, మరియు నన్ను ఒక పూజార్హుడు (Reverend)గాను పిలుచుచున్నారు, అయితే వాటిలో ఏదియూ నా పేరు కాదు. నా పేరు విల్లియం బ్రాన్హాం.

ఆయనే తండ్రి, ఆయనే కుమారుడు, ఆయనే పరిశుద్ధాత్మ. మీరు ఆయనను ముగ్గురు దేవుళ్ళను చేయుటకు ప్రయత్నించు చున్నారు, స్నేహితుడా; అది తప్పు; అది పొరపాటు.

త్రిత్వవాదులు గందరగోళపడి తారుమారు చేసికొనుచున్న మూడు కాలములు కలవు. తండ్రియైన దేవునియొక్క ఆత్మ ఇశ్రాయేలులుపై అగ్ని స్తంభముగా వ్రేలాడినది. అది నిజమే కదా? దేవుడు అక్కడ యుండెను. పిదప దేవుడు ఆయన కుమారునిలో శరీరధారియై మనమధ్య నివసించెను (అది సరియేనా?), ఇప్పుడు మానవ హృదయములో పరిశుద్ధాత్మ ద్వారా వచ్చు వరకు ఆయన తననుతాను నమ్రతతో తగ్గించుకొనెను.

దేవుడు ఒక మూడు అడుగుల కొలత కఱ్ఱ, లేక ఒక మూడు అడుగుల కొలత కఱ్ఱ, అవును. మొదటి పండ్రెండు అంగుళములు తండ్రియైన దేవుడు; రెండవ పండ్రెండు అంగుళములు కుమారుడైన దేవుడు, అదే దేవుడు; మూడవ పండ్రెండు అంగుళములు పరిశుద్ధాత్మయైన దేవుడు, అదే దేవుడు. యేసు చెప్పెను ...

మీరు, ''మంచిది, మాలో మేము పరిశుద్ధాత్మను కలిగియున్నామని,'' చెప్పెదరు, అది సరియే.

అయితే యేసు చెప్పెను, ''కొంతకాలమైన తరువాత లోకము నన్ను మరి ఎన్నడును చూడదు. అయితే మీరు నన్ను చూతురు, ఏలయనగా **నేను** ...'' '**నేను**,' యనునది వ్యక్తిగత సర్వనామము. 'నేను మీతో కూడా నుండెదను, మీలోను నుండెదను, యుగసమాప్తి వరకు మీతో కూడా ఉండెదను.'' అట్లైనయెడల పరిశుద్ధాత్మ ఎచ్చట నున్నది? 'నేను మిమ్ములను అనాథలనుగా విడువను, నేను మరల వచ్చి మీతో కూడా నుండెదను.'' అదియే దానిలోనున్న భావముగా యున్నది.

మీరు చూశారా, దానిని మీరు పొరపాటుగా గ్రహించిరి. స్నేహితుడా! మూడు కాలములలోనున్న ఒకే దేవుడుగా ఆయన యున్నాడు. పితృత్వము కాలము లేక

యుగము, కుమారత్వము, మరియు పరిశుద్ధాత్మ, అది ఒకే దేవుడు. మరియు ఆయన, ''మీరు వెళ్ళి వారికి తండ్రియొక్కయు, కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మయొక్కయు నామమున బాప్తిస్మమియ్యుడని,'' చెప్పినప్పుడు అది యేసు క్రీస్తునే సూచించుచున్నది. మరి అందువలననే మనము యేసు నామమున బాప్తిస్మమిచ్చుచున్నాము.

ఇప్పుడు గమనించుడి, మనము బాప్తిస్మమును గురించి చూచెదము. నూతన నిబంధనలో మొట్టమొదటిగా బాప్తిస్మమిచ్చు యోహాను ద్వారానే బాప్తిస్మము గురించి చెప్పబడినది. అది సరియేనా? దానిని నేను ఇచ్చట నుంచెదను. మీరు బాప్తిస్మమును గురించి తేటగా తెలిసికొనుటకు మునుపు మీరు దేవత్వమును గురించి తెలిసికొనవలయును. అదియే బాప్తిస్మమిచ్చు యోహాను మొదటి బాప్తిస్మము.

రెండవ సారిగా బాప్తిస్మమును గురించి చెప్పబడిన చోటు అపొస్త: 2:38, అచ్చట వారు నూతన సంఘము నొద్ద యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందిరి. రెండవ చోటు కొర్నేలి గృహము లేక కాదు ... నన్ను క్షమించండి, సమరయులు, అపొ: 7:48 మరియు 49. మరియు అపొ 10:49లో కొర్నేలి ఇంటియందు వారికి బాప్తిస్మము ఇచ్చెను. మరటు పిదప బాప్తిస్మము చెప్పబడిన మరొక చోటు మరియు నామములు లేక బిరుదులు పిలువబడిన స్థలము అపొ: 19:5.

ఇప్పుడు వారు పెంతెకొస్తు దినమున వారు బాప్తిస్మము పొందినపుడు వారు అపొ: 2:38లో యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొంధిరి. అది సరియేనా? దానిని వ్రాసికొనండి, దానిని ఇంకా కొంచెం పైన చూడండి.

తరువాత, ఫిలిప్పు అచ్చటకి వెళ్ళెను, రెండు దినములకు పిదప అతను సమరయులకు ప్రసంగించుటకు ప్రారంభించెను; మరియు వారికి ప్రసంగించెను, మరియు వ్యాధిగ్రస్థులను స్వస్థపరచెను, మరియు అక్కడ గొప్ప కూటము జరిపెను, మరియు వారికి ప్రభువైన యేసు క్రీస్తు నామమున బాప్తిస్మమిచ్చెను. పేతురు అచ్చటకి వెళ్ళి మరి వారిపై చేతుల నుంచెను, వారు పరిశుద్ధాత్మను పొందిరి.

కొద్ది దినములైన పిదప పేతురు ఇంటిమిద్దెమీది కెక్కెను మరియు అతడు ఆకలితో నుండెను, అతడు ఒక దర్శనమును చూచెను. దేవుడు అతనిని కొర్నేలి ఇంటికి పంపెను. మరి పేతురు ఈ మాటలు ఇంకా చెప్పుచుండగానే, పరిశుద్ధాత్మ వారి మీదికి దిగెను, మరి వారు భాషలతో మాటలాడుటకు ప్రారంభించి మొదటిగా



వార ఏ విధముగా చేసిరో ఆ విధముగా వ్యవహరించిరి. పేతురు చెప్పెను, ''వారింకా బాప్తిస్మము కూడా పొందలేదు.'' కావున, అతను వారికి యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందమని ఆజ్ఞాపించెను.

బైబిలులో ప్రతివ్యక్తియూ యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందిరి. పౌలు ... యోహాను శిష్యులు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందలేదు, వారు మారుమనస్సునకైన బాప్తిస్మమును మాత్రమే పొందిరి. మనము మొదటి కొరింథీయులకు త్రిప్పెదము ... నేను చెప్పునది, అపొ.కు త్రిప్పెదము, 19వ అధ్యాయము, ఒక్క క్షణము. స్నేహితులారా, ఒక నిమిషము దీనిని చదువండి, అప్పుడే మీరు దానిని గ్రహించగలరు, అది కాదు ... లేఖనములు ఒకదానికొకటి విరుద్ధముగా లేవు, వాటికి అవి విరుద్ధముగా నుండవు. ఇచ్చట గమనించండి.

**అపొల్లో కొరింథులో నున్నప్పుడు జరిగినదేమనగా, పౌలు పై ప్రదేశములలో సంచరించి ఎఫెసునకు వచ్చి కొందరు శిష్యులను చూచి – మీరు విశ్వసించినప్పుడు పరిశుద్ధాత్మను పొందితిరా? అని వారినడుగగా, వారు – పరిశుద్ధాత్ముడున్నాడన్న సంగతియే మేము వినలేదని చెప్పిరి.**

**... అతను అడిగెను ... ఆలాగైతే మీరు దేనిని బట్టి బాప్తిస్మము పొందితిరి?**

ఓ, వారు చెప్పిరి, మేము బాప్తిస్మము పొందియున్నాము.

అడిగెను, ఎట్లు?

**... చెప్పిరి, యోహాను ఇచ్చిన, యోహాను ...**

అతను చెప్పెను, యోహాను మారుమనస్సు విషయమై బాప్తిస్మమిచ్చెను వెనుక వచ్చుచున్న వానియందు మీరు విశ్వాసముంచవలయును ... అనగా, ప్రభువైన యేసుక్రీస్తునందు.

**మరియు వారు ఆ మాటలు విని మరల ప్రభువైన యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందిరి.**

**... తరువాత పౌలు వారిమీద చేతులుంచగా పరిశుద్ధాత్మ వారిమీదికి వచ్చెను. అప్పుడు వారు భాషలతో మాటలాడుటకును, ప్రవచించుటకును మొదలు పెట్టిరి.**

**ఆ గొప్ప పరిశుద్ధుడైన పౌలు ...**